

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 82 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | బుధవారం 19-08-2026







## మండలిలో అల్లరి చేసి వెళ్లిపోవాలనేది...

# వైకాపా ఉద్దేశం..!!

డీఎస్సీ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం నడిచింది

శాసన మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడరు.. అల్లరి చేసి సభ నుంచి వెళ్లిపోవాలనేది వైకాపా సభ్యుల ఉద్దేశంగా కనిపిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.




- వాయిదా తీర్మానం తిరస్కరించిన మండలి ఛైర్మన్... ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు
- వైకాపా సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి ఆందోళనకు దిగారు
- వేరే ఫార్మాట్లో రావాలని బొత్సకు ఛైర్మన్ చెప్పినా పట్టించుకోలేదు
- వైకాపా సభ్యుల తీరుపై శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం
- ప్రభుత్వం ఎలా నడపాలనేది ప్రజలు నిర్ణయించారు..
- ప్రజాతీర్పు ప్రకారమే సభను నిర్వహిస్తున్నారు..
- డీఎస్సీ చాలా ముఖ్యమైన విషయమని బొత్స వాదనకు దిగేందుకు ప్రయత్నం
- డీఎస్సీ అంటేనే తెలుగుదేశమని... 14సార్లు డీఎస్సీ ఇచ్చాం
- విద్యాశాఖ మంత్రిగా పని చేసి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని బొత్స...
- ఇప్పుడు డీఎస్సీపై, నిరుద్యోగులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్

2 లో



**అమరావతి:** శాసన మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడరు.. అల్లరి చేసి సభ నుంచి వెళ్లిపోవాలనేది వైకాపా సభ్యుల ఉద్దేశంగా కనిపిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మండలి సమావేశాల్లో రెండోరోజు కూడా డీఎస్సీ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం నడిచింది. ఛైర్మన్ మోషేను రాజు అధ్యక్షతన కార్యకలాపాలు ప్రారంభం కాగానే... డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని వైకాపా సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మానం తిరస్కరించిన మండలి ఛైర్మన్... ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. దీంతో వైకాపా సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి ఆందోళనకు దిగారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణకు ఛైర్మన్.. మాట్లాడే అవకాశమిచ్చారు. శాసనమండలిలో డీఎస్సీ గురించి చర్చ కోరుతుంటే ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందని బొత్స ప్రశ్నించారు. వేరే ఫార్మాట్లో రావాలని బొత్సకు ఛైర్మన్ చెప్పినా పట్టించుకోలేదు. దీంతో వైకాపా సభ్యుల తీరుపై శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్‌ను అగౌరవపరిచేలా ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎలా నడపాలనేది ప్రజలు నిర్ణయించారని... ప్రజా తీర్పు ప్రకారమే సభను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎల్‌నినో సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి.. ఆ అంశంపై ముందు చర్చించి.. డీఎస్సీ గురించి తర్వాత మాట్లాడతామన్నారు. డీఎస్సీ చాలా ముఖ్యమైన విషయమని బొత్స వాదనకు దిగేందుకు ప్రయత్నించగా... పయ్యావుల తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. డీఎస్సీ అంటేనే తెలుగుదేశమని... 14సార్లు డీఎస్సీ ఇచ్చామని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పని చేసి ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వని బొత్స... ఇప్పుడు డీఎస్సీపై, నిరుద్యోగులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... డీఎస్సీపై శాసనసభలో మాట్లాడి, మండలిలో చర్చించేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. వాస్తవ విషయాలు శాసనసభ మాదిరిగానే మండలిలోనూ చర్చించాలన్నారు. మెగా డీఎస్సీపై చర్చకు సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఏసీలో చర్చించి ఏ ఏ అంశాలు చర్చకు పెట్టాలో నిర్ణయించాలని ఛైర్మన్ మోషేన్‌రాజు

..2వ పేజీలో



జాలర్ల ఆచూకీ లభించే వరకూ గాలింపు

# కొనసాగించాలి..!!

- సముద్రంలో మత్స్యకారుల బోటు
- గల్లంతైన ఘటనపై సీఎం సమీక్ష
- గల్లంతైన బోటు, మత్స్యకారుల ఆచూకీ
- లభించే వరకూ గాలింపు చర్యలు ముమ్మరం
- గాలింపు చర్యలకు సంబంధించిన
- సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలి
- సీఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి
- చంద్రబాబునాయుడు

2

## సీఎం చంద్రబాబు చెన్నై పర్యటన ఖరారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 19, 20 తేదీల్లో చెన్నైలో పర్యటించనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది.



## నేను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు...

# అమిత్ షా చిన్నపిల్లాడు..!

- కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు
- దేశభక్తిపై తమకు బీజేపీ నేతలు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు
- కాంగ్రెస్ నేతల దేశభక్తిని ప్రశ్నించే నైతిక హక్కు ఆ పార్టీకి లేదు...
- కాంగ్రెస్ నేతలను దేశభక్తి గురించి ప్రశ్నించడం మానుకోవాలి : మల్లికార్జున ఖర్గే

2

## ఉరికి 40 నిమిషాలు.. ఇంజెక్షన్ ఇవ్వండి

## మరణశిక్ష పద్ధతిపై పిటిషన్‌కు

# సుప్రీం నో



మరణశిక్ష అమలులో ఉరితీయడానికి బదులు ప్రాణాంతక ఇంజెక్షన్ వాడాలని చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.



## స్థానిక ఎన్నికలపై మాధవ్...

# కీలక వ్యాఖ్యలు

- కూటమితో కలసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నాం
- మంత్రి సత్యకుమార్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలి
- దేశంలో గొప్ప ప్రభుత్వం నడుస్తోంది
- ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రతి గ్రామానికి వికాసం..
- విశాఖ ఉక్కు పరిశ్రమ లాభాల బాటలో నడుస్తోంది
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

2 లో

**విశాఖపట్నం :** కూటమితో కలసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నామని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఈరోజు (మంగళవారం) బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడారు. దేశంలో గొప్ప ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు.

**ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రతి గ్రామానికి వికాసం..** ప్రధాని మోదీ



## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34శాతం...



# రిజర్వేషన్లు..!!

బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలే ప్రధాన అజెండా..



- ఏపీ మంత్రివర్గం 55కి పైగా అజెండా అంశాలపై చర్చలు
- ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది
- స్థానిక సంస్థల్లో రూరల్ ప్రాంతాల్లో బీసీలకు 34శాతం,
- అర్బన్‌లో 33.1 శాతం రిజర్వేషన్లు
- మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం
- కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం 55కి పైగా అజెండా అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. స్థానిక సంస్థల్లో రూరల్ ప్రాంతాల్లో బీసీలకు 34శాతం, అర్బన్‌లో 33.1 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో అక్షత్ గ్రీన్‌టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం.

# సంపాదకీయం

## తిరుమల కొండపై కొత్త సమస్య..

### రోడ్లపైనే వాహనాలు.. భక్తులకు తప్పని తిప్పలు..

కలియుగ వైకుంఠమైన తిరుమల కొండపై సరికొత్త సమస్య ఆందోళన కలిగిస్తోంది. రోజూ వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులతో పాటు, అంతేస్థాయిలో చేరుతున్న వాహనాలతో ఏడుకొండలు కిటకిటలాడుతున్నాయి. ఒకవైపు గ్రీన్ బెల్ట్‌గా ఉండాల్సిన పవిత్ర పుణ్యక్షేత్రంలో వాహన కాలుష్యం కోరలు చాస్తుంటే.. మరోవైపు పెరుగుతున్న



ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రం ఇప్పుడు భక్తులతోనే కాకుండా వాహనాలతోనూ కిటకిటలాడుతోంది. కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రైవేట్ వాహనాల్లో వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపు కావడంతో కొండపై పార్కింగ్ కొరత, పెరిగిపోతున్న కాలుష్యం, ఘాట్ రోడ్డు ప్రమాదాలు పెను సవాళ్లుగా మారుతున్నాయి. తిరుమలలో ప్రస్తుతం ఉన్న 16 పార్కింగ్ కేంద్రాల్లో కేవలం 6 వేల నుంచి 7 వేల వాహనాలను మాత్రమే నిలిపేందుకు వీలుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. సాధారణ రోజుల్లో 10 వేలకు పైగా, వారాంతాలు, సెలవు దినాల్లో దాదాపు 14 వేల వాహనాలు కొండపైకి చేరుతున్నాయి. దర్శనం కోసం వేచి ఉండే భక్తుల వాహనాలు అక్కడే ఉండిపోతుండటంతో ప్రతిరోజూ దాదాపు 20 వేల వాహనాలు తిరుమలలోనే ఉంటున్నట్లు టీటీడీ అంచనా వేస్తోంది. స్థలం లేకపోవడంతో లేపాక్షి, బాలాజీ బస్టాండ్, నందకం, వరాహస్వామి గెస్ట్ హౌస్, మ్యూజియం ప్రాంతాల్లో రోడ్లపైనే అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపుతున్నారు. దీంతో పాదచారులకు, సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

**కాలుష్య కోరల్లో గ్రీన్ బెల్ట్..** వాహనాల తాకిడితో ఎకో-సెన్సిటివ్ గ్రీన్ బెల్ట్‌గా ఉండాల్సిన తిరుమలలో వాహన కాలుష్యం ఆందోళన కలిగిస్తుంది. ముళ్లగుంట, పీఏసీ 5 ప్రాంతాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని టీటీడీ భావించినప్పటికీ, ఆ ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోలేదు. దీంతో కాలుష్యాన్ని అరికట్టేందుకు దాతల సహకారంతో ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**అలిపిరి వద్ద నిరీక్షణ.. ఘాట్ రోడ్లలో ప్రమాదాలు...** మరోవైపు అలిపిరి సప్తగిరి చెక్ పాయింట్ వద్ద తనిఖీల కోసం భక్తులు గంటల తరబడి బారులు తీరాల్సి వస్తుంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అలిపిరి టోల్‌గేట్ వాహనాలతో కిక్కిరిసిపోతుంది. తనిఖీ సిబ్బంది తక్కువగా ఉండటంతో భక్తుల నిరీక్షణ సమయం పెరుగుతోంది. వాహనాల రద్దీకి తోడు ఘాట్ రోడ్లలో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటి ఘాట్ రోడ్డులోనే నెలకు సగటున 10కి పైగా ప్రమాదాలు నమోదవుతున్నాయి. వాహనాల కాలుష్య నియంత్రణ, ప్రమాదాల నివారణకు టీటీడీ విజిలెన్స్, పోలీసు యంత్రాంగం నిఘా పెంచాయి. పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు టీటీడీ మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

### ఈ నెల 19లోగా ఈ పని చేయకపోతే

## డబ్బులు కట్..

### రైతులకు తెలంగాణ సర్కార్ బిగ్ అప్డేట్.. వెంటనే చేస్కోండి..

**తెలంగాణ రైతులకు రేవంత్ ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. సన్న బియ్యం సాగు చేసే రైతులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలి. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 ప్రభుత్వం బోనస్ అందిస్తుంది. ఇందుకోసం 7 వరి రకాలను గుర్తించింది. వీటిని పండించినవారికి మాత్రమే నగదు అందుతుంది.**



తెలంగాణ రైతులకు బిగ్ అలర్ట్. సన్న బియ్యం సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి. 2026-27 వానాకాలం సీజన్‌కు సంబంధించి సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ అందించే విషయంలో రేవంత్ సర్కార్ కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ప్రభుత్వం గుర్తించిన వరి రకాలను సాగు చేసిన రైతులకు మాత్రం బోనస్ అందించనుంది. ఇందుకోసం ప్రభుత్వం 7 రకాల వరి వంగడాలను గుర్తించింది. వీటిల్లో బీపీటీ-5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638 (కూనారం సన్నాలు), డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి), కేఎన్ఎం-7715 వంటి రకాలు ఉన్నాయి. ఈ రకాలకు మార్కెట్లో ఫుల్ డిమాండ్ ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే కొనుగోలు చేస్తోంది. దీంతో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం అమలు చేస్తోంది.

**ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేయించుకోవాలి..?...** మీరు ఏ డీలర్ వద్ద అయితే విత్తనాలు కొనుగోలు చేశారో.. అక్కడ ఏ రకం అనేది ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి. డీలర్లు రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఏ వరి రకం అనేది నమోదు చేస్తారు. ఏడు రకాల్లో ఏ వరి రకం సాగు చేస్తున్నా డీలర్ వద్ద నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆగస్ట్ 19వ తేదీ వరకు సమయం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈలోపు తప్పనిసరిగా రైతులు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా చేసిన రైతులకు మాత్రమే సన్న వడ్లపై క్వింటాకు రూ.500 బోనస్ ప్రభుత్వం నుంచి అదుతుంది. నమోదు చేయించుకోకపోతే ఈ నగదు పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. రైతులు విత్తనాలు కొనుగోల చేసినప్పుడు డీలర్ ఇచ్చే బిల్లు లేదా రసీదును విక్రయదారుడికి అందించాలి. దీంతో విక్రయదారులు ఆన్‌లైన్‌లో రైతుల వివరాలను నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో రైతులు వివరాలు నమోదు చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. వాళ్లు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయరు. దీంతో దళారులకు, ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించాల్సి ఉంటుంది. దీంతో అలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే రైతులు విత్తనాల డీలర్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో వివరాలను సమర్పించాలి. దీంతో రైతులు వెంటనే ఈ పని చేయడం మంచిది. ఒక్కరోజే మాత్రమే సమయం ఉండటంతో ఇంకా నమోదు చేయించుకోని రైతులు వెంటనే ఈ పని పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందిస్తోంది.

## జాలర్ల ఆచూకీ లభించే వరకూ గాలింపు కొనసాగించాలి..!!

### సముద్రంలో మత్స్యకారుల బోటు గల్లంతైన ఘటనపై సీఎం సమీక్ష..గల్లంతైన బోటు, మత్స్యకారుల ఆచూకీ లభించే వరకూ గాలింపు చర్యలు ముమ్మరం

### గాలింపు చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలి...సీఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్మలపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన మత్స్యకారుల బోటు సముద్రంలో గల్లంతైన ఘటనపై సీఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. బోటులో ఉన్న 8 మంది మత్స్యకారుల కోసం చేపట్టిన గాలింపు చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన బోటు, మత్స్యకారుల ఆచూకీ లభించే వరకూ గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆగస్టు 3న ఉదయం 10 గంటల సమయంలో ఓడలరేవు జెట్టి నుంచి మత్స్యకారుల బోటు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లిందని అధికారులు వివరించారు. ఉదయం 11 గంటల వరకు కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా సంబంధాలు కొనసాగగా, ఆ తర్వాత ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. బోటులో వీహెచ్ఎఫ్ సెట్‌తో పాటు మత్స్యకారుల వద్ద మొబైల్ ఫోన్లు కూడా ఉన్నట్లు అధికారులు వివరించారు. అదే రోజు సుమారు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బోటు చేపల వేట ప్రాంతానికి చేరుకుని ఉండవచ్చని అధికారులు అంచనా



వేశారు. 12వ తేదీ నాటికి బోటు తిరిగి రావాల్సిఉన్నా రాలేదని... దీంతో వెంటనే ఆచూకీ కోసం ప్రత్యేకంగా గాలింపు చేపట్టామని అధికారులు తెలిపారు. కోస్ట్‌గార్డ్ నౌకలను అప్రమత్తం చేసి గాలింపు చేపడుతున్నట్లు కోస్ట్‌గార్డ్ కమాండెంట్ తెలిపినట్లు అధికారులు వివరించారు. కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారాదీప్ ప్రాంతాలకు చెందిన మత్స్యకారుల బోట్లను కూడా అప్రమత్తం చేసి గల్లంతైన బోటు ఆచూకీపై సమాచారం సేకరిస్తున్నామన్నారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, గాలింపు చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికి తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వారి ఆచూకీ కోసం అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వినియోగించాలని, అవసరమైన ప్రతి చర్యను సమన్వయంతో చేపట్టాలని స్పష్టం చేశారు. బోటు ఆచూకీ లభించే వరకు కోస్ట్‌గార్డ్, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో గాలింపు కొనసాగించాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### మండలిలో అల్లరి చేసి వెళ్లిపోవాలనేది వైకాపా ఉద్దేశం..!!

**(మొదటిపేజి తరువాయి)** సూచించారు. వైకాపా సభ్యుల నినాదాల మధ్య సభను 10 నిమిషాల పాటు వాయిదా వేశారు.

### సీఎం చంద్రబాబు చెన్నై...

## పర్యటన ఖరారు

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 19, 20 తేదీల్లో చెన్నైలో పర్యటించనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది.**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 19, 20 తేదీల్లో చెన్నైలో పర్యటించనున్నారు. ఈ మేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైంది. రేపు సాయంత్రం 5:30 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో చెన్నై వెళ్లనున్నారు. ఆగస్టు 19వ తేదీ రాత్రి చెన్నైలోని తాజ్ ఫిషర్‌మ్యాన్స్ కోవ్ రిసార్ట్‌లో ముఖ్యమంత్రి బస చేయనున్నారు. ఆగస్టు 20వ తేదీన ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే 31వ 'సదరన్ జోనల్ కౌన్సిల్' సమావేశంలో సీఎం పాల్గొననున్నారు. ఈ సమావేశం అనంతరం ఆగస్టు 20వ తేదీ సాయంత్రం 5:15 గంటలకు ఉండవల్లి నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.

### ఉరికి 40 నిమిషాలు.. ఇంజెక్షన్ ఇవ్వండి

## మరణశిక్ష పద్ధతిపై పిటిషన్‌కు సుప్రీం నో

మరణశిక్ష అమలులో ఉరితీయడానికి బదులు ప్రాణాంతక ఇంజెక్షన్ వాడాలని చేసిన అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మరణశిక్షను అమలు చేసే పద్ధతిగా ప్రస్తుతానికి ఉరితీయడమే కొనసాగుతుందని తాజాగా స్పష్టం చేసింది. దోషికి తక్కువ నొప్పి కలిగించే,



వారి గౌరవాన్ని కాపాడే విధంగా ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. దీనిని తాజాగా ధర్మాసనం కొట్టివేసింది. అలాగే ఇదే అంశంపై గతంలో ఇచ్చిన తీర్పులను విస్తృత ధర్మాసనానికి అప్పగించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. ఈ పిటిషన్‌ను న్యాయవాది రిషి మల్హోత్రా 2017లో వేశారు. ప్రాణాంతక ఇంజెక్షన్, షూటింగ్, ఎలక్ట్రిక్ షాక్, గ్యాస్ చాంబర్ వంటి పద్ధతుల్లో దోషి కొన్ని నిమిషాల్లో చనిపోతాడని పేర్కొన్నారు. ఉరితీయడం అత్యంత బాధాకరమైన ప్రక్రియ అని, క్రూరమైదని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన మరణం పొందే హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని కోరారు. ఉరి తీసిన తర్వాత ఆ వ్యక్తి మరణించాడని ప్రకటించడానికి 40 నిమిషాలు పడుతుందని, అదే ఇంజెక్షన్ ద్వారా అయితే ఆ సమయం ఐదు నిమిషాల్లో పూర్తవుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. సాధ్యమైనంత తక్కువ బాధ కలిగే రీతిలో మరణశిక్షను అమలు చేయాలని ఐరాస తీర్మానం చెబుతోందని గుర్తుచేశారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తమ తీర్పే అంతిమమైంది కాదని పేర్కొంది. మరణశిక్ష అమలుకు ప్రత్యామ్నాయ పద్ధతులపై మెరుగైన శాస్త్రీయ ఆధారాలు ఉన్నట్లయితే.. భవిష్యత్‌లో ఈ అంశాన్ని పరిశీలించవచ్చని పేర్కొంది. ప్రస్తుతానికి కేంద్రం ఉరిశిక్షను కొనసాగించడానికే సుముఖత వ్యక్తం చేసింది. ఉరిశిక్ష లేక ఇంజెక్షన్‌ను ఎంచుకునే అవకాశాన్ని దోషికి ఇవ్వాలని కోర్టు సూచించగా.. అలా చేయడం వల్ల ప్రయోజనం ఉండదని గత విచారణల్లో కేంద్రం వెల్లడించింది

### స్థానిక ఎన్నికలపై మాధవ్

## కీలక వ్యాఖ్యలు

**(మొదటిపేజి తరువాయి)** నేతృత్వంలో ప్రతి గ్రామానికి వికాసం వచ్చిందని మాధవ్ తెలిపారు. ప్రతి ఊరులో బీజేపీ జెండా ఎగరాలని సూచించారు. ప్రతి గ్రామంలో వార్డు సభ్యుడు ఉండాలని సూచించారు. చైర్మన్‌లు, అన్ని పదవుల్లో మనం ఉండాలని తెలిపారు. పదవుల్లో ఉన్నవారంతా మళ్లీ ఓ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మన్ కి బాత్‌ను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నామని తెలిపారు.

**విశాఖ ఉక్కు పరిశ్రమ లాభాల బాటలో నడుస్తోంది..** విశాఖ ఉక్కు పరిశ్రమ లాభాల బాటలో నడుస్తోందని మాధవ్ అన్నారు. ఈ నెల చివరకు పోలవరం నీరు విశాఖకు వస్తుందని చెప్పారు. ఈరోజు కార్యవర్గ సమావేశంలో రెండు తీర్మానాలను ప్రవేశపెడతామని వెల్లడించారు. పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆదేశించారు. వాడవాడల్లోకి బీజేపీ పార్టీ వెళ్లాలని సూచించారు. సూర్యుడు ఉదయించాలి... కమలం వికసించాలని పిలుపునిచ్చారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బీజేపీని బలోపేతం చేయాలని నిర్దేశించారు. సేవా సంకల్పం పేరుతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలునిర్వహిస్తామని మాధవ్ పేర్కొన్నారు.

### బతుకుదెరువు కోసం వెళ్తే.. బతుకే తెల్లారిపోయింది..

## ఘోర ప్రమాదంలో 8మంది కూలీల మృతి

**భింద్, ఆగస్టు 18:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భింద్ జిల్లాలో మంగళవారం (ఆగస్టు 18) తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది



కూలీలు మృతి చెందగా, మరో 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. భింద్-గ్వాలియర్ జాతీయ రహదారిపై ఛిమ్కా గ్రామ సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు ఒంటి గంట సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీ జిల్లాకు చెందిన పలువురు కూలీలు గ్వాలియర్‌లో వరి నాట్లు వేసే పనులకు వెళ్లారు. పనులు పూర్తి చేసుకున్న అనంతరం పికప్ వాహనంలో తమ స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఛిమ్కా గ్రామం సమీపంలోకి చేరుకున్న సమయంలో హైవేపై పశువులు అడ్డుగా రావడంతో వాటిని తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. పికప్ వాహనం అదుపుతప్పి రహదారిపై రాంగ్ రూట్‌లోకి వెళ్లడంతో ఎదురుగా వస్తున్న డంపర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి పికప్ వాహనం పూర్తిగా ధ్వంసమైపోయింది. వాహనంలో ప్రయాణిస్తున్న పలువురు కూలీలు అందులోనే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదంపై గోహద్ చౌరహా పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి రామ్‌నరేష్ యాదవ్ వివరాలు వెల్లడించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించే ప్రక్రియ చేపట్టారు. ఈ ఘటనతో కూలీల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు అమిత్ షా చిన్నపిల్లాడు..!

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు

### దేశభక్తిపై తమకు బీజేపీ నేతలు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు...కాంగ్రెస్ నేతల దేశభక్తిని ప్రశ్నించే నైతిక హక్కు ఆ పార్టీకి లేదు...

### కాంగ్రెస్ నేతలను దేశభక్తి గురించి ప్రశ్నించడం మానుకోవాలి : మల్లికార్జున ఖర్గే

**కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో అమిత్ షా చిన్నపిల్లాడిగా ఉన్నారని వ్యాఖ్యానించారు.**

**న్యూఢిల్లీ:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో అమిత్ షా చిన్నపిల్లాడిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. 'నేను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు అమిత్ షా చిన్నపిల్లాడు. ఇప్పుడు ఆయన మాకు దేశభక్తి గురించి బోధిస్తున్నారు' అంటూ ఖర్గే విమర్శించారు. దేశభక్తిపై తమకు బీజేపీ నేతలు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ నేతల దేశభక్తిని ప్రశ్నించే నైతిక హక్కు ఆ పార్టీకి లేదన్నారు. గోవాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో వందేమాతరం గీతాన్ని ఆలపించడంపై వివాదం చెలరేగింది. గీతాన్ని మధ్యలోనే ఆపాలని సోనియా గాంధీ కోరారంటూ అమిత్ షా



ఆరోపణలు గుప్పించారు. దీనిపై స్పందిస్తూ ఖర్గే నిప్పులు చెరిగారు. 'మా ప్రజలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారా?' అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలను దేశభక్తి గురించి ప్రశ్నించడం మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్‌లో తన సభ అనంతరం జరిగిన శుద్ధీకరణ అంశాన్నీ ఖర్గే ప్రస్తావించారు. సభలో తాను ప్రసంగించిన తర్వాత ఓ రైట్‌వింగ్ సంస్థ.. శుద్ధీకరణ హోమం చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మతాన్ని ఇలాంటి చర్యలకు పరిమితం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. కాగా, అమిత్ షాపై ఖర్గే చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు, వందేమాతరం గీతాన్ని ఆలపించడంపై చెలరేగిన వివాదం గురించి కాంగ్రెస్ ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో ఖర్గే కోసం కుర్చీ ఏర్పాటు చేయాలని సోనియా గాంధీ సూచించారని వివరణ ఇచ్చింది. అంతేకానీ, గీతాన్ని మధ్యలో ఆపాలని చెప్పలేదని స్పష్టం చేసింది. బీజేపీ దీనిపై రాద్ధాంతం చేయడం సమంజసం కాదని పేర్కొంది.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## స్టేట్ లెవెల్‌లో కూడా ప్రథమ స్థానం కనపరచాలని..

# ఉపాధ్యాయుల కోరిక

**ఖో,ఖో -100 మీటర్స్ -అట్యా,పట్యా ఆట పోటీలలో ప్రథమ స్థానం నిలవాలి**

**తల్లిదండ్రులు ఈడిగ నరసప్ప,లక్ష్మి... మెగాడోనా గ్రామానికి చెందిన విద్యార్థిని ఈ.అమృత**

**మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకోవాలని గ్రామస్తులు ఆశ**

**పెద్దకడబూరు ఆగష్టు 18 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండల పరిధిలో మెగాడోనా గ్రామానికి చెందిన ఈ అమృత ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందని ఖో -ఖో అండ్ అథ్లెటిక్స్ అండ్ అట్య -పట్య అండ్ రూజీబీ ప్లేయర్ ఖో ఖో లో మండలం 3 సార్లు ఆడింది అలానే 100 మీటర్స్ రన్నింగ్ లో ఆఫ్ స్టేట్ (వినుకొండ) లో ఆడింద ని అలాగే ఆట్య - పాట్య గేమ్ లో 2 సార్లు స్టేట్ ( ఒంగోల్) లో ఆడి అక్కడ నుండి నేషన్ కి సెలెక్టెడ్ అయ్యి రాజస్థాన్ లోనీ చండీగర్ లో జరిగిన అట్య- పట్య నేషనల్ లో మంచి ప్రతిభను కనబరిచి గ్రామానికి మండలానికి తల్లిదండ్రులైన ఈడిగ నరసప్ప లక్ష్మి పేరును నిలబెట్టాలని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది గ్రామ పెద్దలు కోరారు. ఈ. అమృతకు క్రీడా కోట లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కావాలి అనేది కోరిక అని గ్రామస్తులు తెలిపారు. అమరావతి ఛాంపియన్ 100 మీటర్స్ కి స్టేట్ లెవెల్ లో సెలెక్ట్ కావడంతో ప్రిన్సిపల్,పి. ఈ. టీ, ఉపాధ్యాయురాలు సుమ



విద్యార్థినికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈనెల 26 నుండి 27 తిరుపతిలో జరగబోయే అమరావతి స్టేట్ లెవెల్ లో కూడా ప్రథమ స్థానంలో నిలిచి మంచి పేరు ప్రతిష్ఠలను పాఠశాలకు తల్లి దండ్రులకు గ్రామస్తులకు మండలానికి తీసుకురావాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.

## జర్నలిస్టులకు రైల్వే రాయితీని...

# పునరుద్ధరించండి

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు APUWJ వినతి**

**కర్నూలు, ఆగస్టు 18,టుడే పల్లెసాక్షి** కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖా



మంత్రి కే. రామ్మోహన్ నాయుడును ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా నేతలు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రైల్వే రాయితీ సమస్యపై చర్చించారు. కరోనా కారణంగా 2020 మార్చిలో రైల్వే శాఖ రైళ్ళను పునః ప్రారంభించినపుడు అన్ని రాయితీలను రద్దు చేసినట్లు వివరించారు. రైళ్లన్నీ పట్టాలెక్కిన ఆనంతరం పలు రాయితీలను పునరుద్ధరించారు. అయితే ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశం పై ప్రధాని తో చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టు రైల్వే రాయితీ పై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మరో సారి రైల్వే మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు చీణూ ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షుడు, ×జీఖ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఈ ఎన్ రాజ్, జాతీయ సమితి సభ్యులు ఎన్వీ సుబ్బయ్య, నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు కృష్ణారెడ్డి, యూనియన్ నాయకులు మల్లికార్జున, మధు తదితరులు ఉన్నారు.

## ప్రతి మండలానికి త్రాగునీటి కోసం

# కోటి రూపాయలు కేటాయించండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి డిమాండ్**

**అమరావతి: పల్లెసాక్షి,ఆగస్టు,18 :** మదనపల్లి జిల్లా పరిధిలోని 5 నియోజకవర్గాల ప్రజల త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లా డిన ఆయన, మదనపల్లి జిల్లాలోని పీలేరు, మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి, రాయచోటి 5 నియోజకవర్గాల పరిధిలోని ప్రతి మండలానికి త్రాగునీటి కోసం కోటి రూపాయలు కేటాయించాలని విన్నవించారు. ఎల్ నినో ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా బోర్లు అడుగంటి పోయాయని, రాబోయే వేసవిలో తీవ్ర నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు చర్యలు తీసుకోకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ విషయంలో వెంటనే నిధులు విడుదల చేసి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కోరారు. గతంలో మదనపల్లి జిల్లా కోసం ఎన్నో పోరాటాలు చేశామని అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లా చేసిన ఘనత తమదేనని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మదనపల్లిని జిల్లాగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల్లో క్యాన్సర్ కట్టడికి...

# హెచ్.పి.వి టీకా సురక్షితం : డా:శ్రీగిరీష

**పీలేరు పల్లెసాక్షి,ఆగస్టు,18 :** బాలికల్లో నిశ్శబ్ద ముప్పును కలిగించే గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సరు కట్టడికి హెచ్.పి.వి వ్యాక్సిన్ సురక్షితమైనదని,పి. హెచ్.సి తలుపుల ప్రధాన వైద్యాధికారులు డా:శ్రీగిరీష బాలిక లకు బరోసానిచ్చారు. డా: శ్రీ గిరీష నేడు తలుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు "క్యాన్సర్ కట్టడికి- హెచ్.పి.వి టీకా" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా:శ్రీగిరీష మాట్లాడుతూ 14 సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతి బాలిక తల్లిదండ్రుల సమ్మతిపై హెచ్.పి.వి టీకా తప్పనిసరి తీసుకోవాలని, గర్భాశయ ముఖద్వారా కాన్సర్ రాకుండా బాలికలకు దీర్ఘకాలిక రక్షణ కల్పించే ఈ టీకా సురక్షితం మరియు సమర్థవంతమైనదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనిగంటల్లో తీసుకోవచ్చు నని, ఖాళీ కడుపుతో రాకుండా ,తినిరావాలని,వెంట.. తల్లి,తండ్రిలో ఒకరిని వెంటతీసుకుని ఆధార్ కార్డు తో రావాలని, అపోహాలు వీడి, వాస్తవాలు కలిగి, క్యాన్సర్ రహిత సమాజాని కి ప్రతి బాలిక చైతన్యం కలిగి చేయూత నివ్వాలని డా:శ్రీగిరీష ఆడబిడ్డలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈఓ కొండయ్య , హెడ్మాస్టర్ రెడ్డప్ప , పర్యవేక్షకులు నాగమ్మ, ఏఎన్ఎం ఫామున్నీస, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, పాల్గొన్నారు

# చిప్పిలివారిపల్లి దాహార్తిని తీర్చండి

**- గ్రామస్తుల వేడుకోలు**

**పుంగనూరు పల్లెసాక్షి,ఆగస్టు,18 :** మండలంలోని పెద్ద ఎల్లుకుంట్ల పంచాయతీ చిప్పిలి వారి పల్లి లో మంచినీటి సమస్య నెలకొని ఉంది నెల రోజులుగా మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు గ్రామంలో గల స్కీం బోరు ఎండిపోవడంతో మంచినీటి సమస్య తలెత్తింది బోరు నుంచి ఓవర్ హెడ్ ట్యాంకు వరకు నీరు నిండి అనంతరం గ్రామానికి సరఫరా అవుతుంది అయితే గ్రామానికి సరఫరా చేసే బోరు లో నీరు అడుగంటి పోవడంతో ఎండిపోయింది దీంతో చుట్టుపక్కల పొలాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు బాపోయారు అయితే పొలాలకే నీరు చాలడం లేదని రైతులు నిరాకరిస్తున్నారని వారు తెలిపారు

## కూటమి ప్రభుత్వం ఉందంటూ ఫైర్ అయిన

# మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె ఆగస్టు 18 పల్లె సాక్షి** బనగానపల్లెనియోజకవర్గం లో కోవెలకుంట్ల మండలం జోల దొరాశి గ్రామంలో పర్యటించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి





గత 20 రోజుల నుండి కలుషిత నీరు సరఫరా చేస్తున్నారంటూ మండిపడిన కాటసాని రామి రెడ్డి కూటమి ప్రభుత్వంపనితీరుపైమండిపడుతున్న గ్రామస్థులుప్రజలకు మంచినీరు అందించలేని చేతకాని వ్యవస్థలో కూటమి ప్రభుత్వం ఉందంటూ ఫైర్ అయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుందూనది పరివాహ ప్రాంతాల్లో నీటి కలుషితం కావడం వలన చేపలు , పశువులుచనిపోతున్నాయినీటి సమస్య పై ప్రజా దర్బార్ లో పిర్యాదు చేసి వచ్చిన కూడా అధికారుల్లో స్పందన లేదుగుడ్డి ప్రభుత్వానికి స్పందనలేదుకుందూ పరివాహక గ్రామాల్లో ఇదే పరిస్థితి , కుందూ పరివాహక గ్రామాల్లో మంచినీటి పథకానికి శాశ్వత పరిష్కారం కల్పించాలి. లేకుంటే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు జిల్లా ప్రజల దాహార్తి, సాగునీటి కోసం

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కీలక అడుగు..

**బళ్లారి ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేత!**

**కోసిగి రూరల్ టుడే (పల్లె సాక్షి) ఆగస్టు18** కర్నూలు జిల్లా, ప్రత్యేకించి మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంత ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు స్వయంగా రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో ఉన్న సాగునీరు, తాగునీటి



పారుదల శాఖ ప్రధాన కార్యాలయాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు, రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి ఎద్దడిని వివరిస్తూ సంబంధిత ఇరిగేషన్ అధికారులకు అధికారికంగా వినతిపత్రం (అర్జీ) అందజేశారు. వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం: ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి వినతిపై నీటిపారుదల శాఖ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఎమ్మెల్యే గారు ఇచ్చిన వినతిపత్రాన్ని వెంటనే తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి విడుదలకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరిహద్దు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గారు స్వయంగా స్పందించడంపై నియోజకవర్గ రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ సురేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

# పాడి రైతులకు రూ.1.94 లక్షల బోనస్

**బెల్లంకొండ ఆగస్టు 18,పల్లె సాక్షి,** మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో సంఘం డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు బోనస్ పంపిణీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామం నుంచి రూ. 48,44,075 విలువైన పాలను డెయిరీ కి రైతులు విక్రయించారు. ఇందుకు గాను 90 మంది పాడి రైతులకు పాల విలువలో నాలుగు శాతం చొప్పున రూ. 1,93,763 బోనస్ నగదును పంపిణీ చేసినట్లు జోనల్ మేనేజర్ నరేష్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ..గడ్డి జొన్న



సాగుచేసిన రైతులకు చెక్కులు అందజేశామని ప్రతి ఏడాది డెయిరీ నుంచి రైతులకు బోనస్ అందిస్తున్నామని చెప్పారు. పాలలో వెన్న శాతం పెంచేందుకు ఎండు మేత,దాణ మినరల్ మిక్చర్ వినియోగించాలని సూచించారు. స్వచ్ఛమైన పాలను పాల సేకరణ కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపాలెం ఇన్చార్జి నవీన్ సూపర్వైజర్ శ్రీనివాసరావు పశువైద్యాధికారి ఆంజనేయులు,రమణయ్య, డైరెక్టర్ ఏడుకొండలు, పాలకేంద్రం ప్రొఫెటర్ అంజలి భాయి, ఆది. గోపి,కుటుంబరావు నాయక్, గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి, సాగునీటి కోసం...

# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కీలక అడుగు..

**బళ్లారి ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందజేత!**

**మంత్రాలయం,పల్లెసాక్షి,ఆగస్టు,18 :** కర్నూలు జిల్లా, ప్రత్యేకించి మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంత ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు స్వయంగా రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో ఉన్న సాగునీరు, తాగునీటి పారుదల శాఖ ప్రధాన కార్యాలయాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా సరిహద్దు గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు, రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి ఎద్దడిని వివరిస్తూ సంబంధిత ఇరిగేషన్ అధికారులకు అధికారికంగా వినతిపత్రం (అర్జీ) అందజేశారు. వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి వినతిపై నీటిపారుదల శాఖ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఎమ్మెల్యే గారు ఇచ్చిన వినతిపత్రాన్ని వెంటనే తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి విడుదలకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరిహద్దు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గారు స్వయంగా స్పందించడంపై నియోజకవర్గ రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ సురేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

### కీర్తిశేషులు నల్లగౌని గోవింద్ రెడ్డి గారి

# వైకుంఠ సమారాధన...!!

### పాల్గొన్న జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న...టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, బిజెపి ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి

**మంత్రాలయం, ఆగస్టు,18,పల్లెసాక్షి :** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎన్ గోవింద్ రెడ్డి గారి వైకుంఠ సమారాధన పూజా కార్యక్రమం శ్రీ ఎన్ గోవింద్ రెడ్డి గారి కుమారుడు, బిజెపి ఇన్చార్జి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, టిడిపి పార్టీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, బిజెపి పార్టీ ఇన్చార్జి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి కీర్తిశేషులు ఎన్ గోవింద్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి బి లక్ష్మన్న, ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్ గోవింద్ రెడ్డి గారి వ్యక్తిత్వాన్ని, బిజెపి కి ఆయన చేసిన సేవలను కొనియాడారు కీర్తిశేషులు ఎన్ గోవింద్ రెడ్డి గారు బిజెపి సీనియర్ నాయకులు భారతీయ జన సంఘ నాయకులుగా ఉండి బిజెపిగా పార్టీ అవతరించినప్పటినుంచి పార్టీ కొరకుఅహర్నిశలు శ్రమించారు. కీర్తిశేషులు శ్రీ ఎన్ గోవింద్ రెడ్డి గారి బిజెపి పార్టీ కొరకు చేసిన సేవలు మరువలేనివి. బిజెపి పార్టీ పటిష్టత కొరకు





గ్రామ గ్రామాన తిరిగారు. ఇలాంటి ఓ వ్యక్తి స్వర్గస్తులైనందులకు బిజెపి పార్టీకి తీరని లోటు అనిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజవర్గం బిజెపి నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న, కోసిగి మాజీ సర్పంచ్ ముత్తిరెడ్డి, చైర్మన్ నాడిగేని అయ్యన్న, కోసిగి బిజెపి నాయకుడు రాముడు, చైర్మన్ ఎన్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్ రఘునాథ్ రెడ్డి, చాపల నాగేష్, సీనియర్ జర్నలిస్టులు జయరాజ్, కొమ్ము రామన్న, విజయ్, గోపాల్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ సాగుకు గ్రామ రైతులు..

# ముందుకు రావాలి

**భారతీయ ఆయిల్ పాం పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డా.సుబ్బన్న**

**హెచ్.మురువని గ్రామ రైతులకు అవగాహన కార్యక్రమం**

**పెద్దకడబూరు ఆగష్టు 18 (పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండలంలోని హెచ్.మురవని గ్రామంలో ఉద్యాన శాఖ మరియు లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో



రైతులకు ఆయిల్ పామ్ తోటల సాగు పైన అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి భారతీయ ఆయిల్ పాం పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డా. సుబ్బన్న మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడి,అతి తక్కువ మెయింటెనెన్స్ తో అధిక మరియు దీర్ఘకాలిక ఆదాయం ఆయిల్ పామ్ సాగువలనే సాధ్యమవుతుందని తెలియజేశారు.నీటి వసతి ఉన్న రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు సాగు చేసుకోవాలని,గెలల కొనుగోలుకు రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మీ దగ్గరలోని కలెక్షన్స్ సెంటర్లలో కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేస్తారని సూచించారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా 100% సబ్సిడీతో మొక్కలు అందిస్తున్నామని,దీనితోపాటు నాలుగు సంవత్సరాల పాటు తోట నిర్వహణ ఖర్చుకై తోడ్పాటు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి అపర్ణ,లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమంత్ పాల్,రైతు సేవ కేంద్రం సిబ్బంది,లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న,నరసయ్య, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### అశేష అభిమానులు, సమక్షంలో

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# జన్మదిన వేడుకలు

**బనగానపల్లె ఆగష్టు 18 పల్లె సాక్షి :** బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త సువర్ణ చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ ముహూర్త





కార్యక్రమానికి హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు, వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేయగా అభిమానులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దైవ అనుగ్రహంతో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలని అభిమానులుఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రేమ, అభిమానుల ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవా మార్గంలో మరింత అంకితభావంతో పనిచేస్తాం. ప్రతి కుటుంబానికి చేరువై ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు బండి బ్రహ్మానంద రెడ్డి శివ ప్రసాద్ రెడ్డి బత్తుల శివ శంకర్ రెడ్డి కళందర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి రామ్నాథ రెడ్డి మద్దిలేటి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల వినియోగంపై...

# అప్రమత్తత అవసరం

**సోమల, ఆగస్టు 18,పల్లె సాక్షి,** యువత మాదకద్రవ్యాల వినియోగం పై అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుమల్లి అన్నారు. సోమల పోలీస్ స్టేషన్ మంగళవారం మధ్యాహ్నం ఆయన తనిఖీ నిర్వహించారు. పాత రికార్డులను సైతం ఆయన క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. పలు కేసుల విచారణపై ఆయన ఎస్ఐ రమేష్ అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ మరియు కళాశాల విద్యార్థులపై ప్రత్యేక నిఘా ఉంచి వారు దృష్టి సారించకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలియజేశారు. రూరల్ సీఐ మాట్లాడుతూ ప్రజల నుంచి కూడా సమాచారం తీసుకుని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలియజేశారు

# గుండె పోటు తో రైతు మృతి

### పరామర్శించిన మండల ఇంచార్జీ మురళీ రెడ్డి

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 17 :** కోసిగి మండల పరిధిలోని డి బెళగల్ గ్రామానికి చెందిన పబ్బిత లక్ష్మయ్య(72) అనే రైతు, ఎమ్మెల్యే అభిమాని గుండె పోటుకు గురై మృతి



చెందాడు. మృతుడి కి భార్య రేణుకమ్మ, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. విషయం తెలుసుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి ఫోన్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైపీసీ జిల్లా కార్యదర్శి/ కోసిగి మండలం ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డి స్థానిక నాయకులు దొడ్డి నరసన్న, మల్లికార్జున గౌడ్ తదితరులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహం పై పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే అండగా ఉంటారని చెప్పారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

### డ్రగ్స్ రహిత దేశం కోసమే..

# 'నషా యుక్త భారత్'

**ఐసిడిఎస్ సూపర్వైజర్-వనజ**

**బెల్లంకొండ ఆగస్టు 18,పల్లె సాక్షి,** దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడమే'నషా యుక్త భారత్ లక్ష్యమని మాచాయపాలెం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వనజ



అన్నారు.మంగళవారం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ.. యువత ఏ దేశానికైనా శక్తి అని,సమాజం దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువత మాదక ద్రవ్య రహిత భారత్ ఉద్యమంలో భాగస్వాములు కావడం ఎంతో ముఖ్యమన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ,మండల, జిల్లా,రాష్ట్ర,దేశాన్ని మాదకద్రవ్య రహిత దేశంగా మార్చడానికి మా సాయ శక్తుల సాధ్యమైనదంత చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సిబ్బంది,గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో జీవనోపాధి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 18: (టుడే పల్లె సాక్షి)** ఇంటి ఆవరణలో కూరగాయల సాగుతో జీవనోపాధి కలుగుతుందని ఎంపీడీవో నాగలక్ష్మమ్మ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదుపు మహిళలకు కూరగాయల సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇంటి ఆవరణ చుట్టు కూరగాయలు, ఆకుకూరలు నాటుకోవడంతో ప్రతిరోజు తాజా కూరగాయలతో వంట చేసుకోవచ్చని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా



ఆరోగ్య సమస్యలు కూడా దరిచేరవన్నారు. మిగిలిన కూరగాయలు ఇతరులకు విక్రయిస్తే ఆదాయం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, ఏపీవో హరికృష్ణ, సీసీ గంగన్నలు పాల్గొన్నారు.

### మాజీ కాటసాని రామిరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### వైస్సార్సీపీ బనగానపల్లె మండలం సోషల్ మీడియా కన్వీనర్

# చక్రవర్తి సాదక్

**బనగానపల్లె ఆగస్టు 18 పల్లె సాక్షి :** బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగృహం నందు ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలలో వైస్సార్సీపీ బనగానపల్లె మండలం సోషల్ మీడియా కన్వీనర్ చక్రవర్తిసాదక్ పాల్గొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడే నాయకుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని అన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజానాయకుడు ఆపదలో ఉన్న కార్యకర్తలకు పిలిచిన వెంటనే నేనున్నానంటూ భరోసా ఇచ్చే మొట్టమొదటి వ్యక్తి బనగానపల్లి నియోజకవర్గంలో ఎవరంటే కేవలం కాటసాని రామిరెడ్డి అని అన్నారు.




# గుక్కెడు'నీటి కోసం" ఎదురుచూపులు

### రెండు నెలలుగా నిలిచిన సరఫరా... రూ.20తో కొనుగోలు చేసి తాగుతున్న వైనం

**బెల్లంకొండ ఆగస్టు 18,పల్లె సాక్షి,** జల్ జీవన్ పథకం కింద పైపులైన్ ఏర్పాటయింది.కొన్ని రోజులు నీరు వచ్చింది.ఆ తరువాత నిలిచిపోయింది. దీంతో గుక్కెడు తాగు నీటి కోసం కొత్తపాలెం గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. బెల్లంకొండ గ్రామ పంచాయితీ పరిధిలోని ఈ గ్రామంలో రెండు నెలలుగా తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెల్లంకొండ మండల కేంద్రం నుంచి కొత్తపాలెం గ్రామానికి పైపు లైన్ ద్వారా మంచినీటిని సరఫరా చేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. అయితే గ్రామానికి వేసిన పైపుకు రంధ్రం ఏర్పడటంతో నీరు వృధాగా పోతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.సమస్యను సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకొని వెళ్ళామని సిబ్బంది వచ్చి,పరిశీలించి బాగు చేస్తామని చెప్పి రెండు నెలలు గడిచిన





నేటికీ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

**రూ 20 పెట్టి నీరు.:** తాగునీటి కోసం మండల కేంద్రానికి వచ్చి రూ.20 చెల్లించి నీటిని కొనుగోలు చేసి తీసుకు వెళుతున్నామని గ్రామస్తులు తెలిపారు నిత్యవసరమైన తాగునీటిని కూడా కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి నెలకొనడం పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మాటలకే పరిమితం.:** తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు న ే వ రా ఎ ే శ ా ల ో ్ల చెబుతున్న...క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండు నెలలు గడుస్తున్న పరిష్కారం కాలేదని ఆరోపిస్తున్నారు.

**సమస్య పరిష్కరించాలి.:** ఇకనైనా మండల స్థాయి అధికారులు గ్రామాన్ని సందర్శించి పైపులైన్ సమస్యను పరిశీలించి తాగునీటి సరఫరాను పునరుద్దించాలని కొత్తపాలెం గ్రామస్తులు కోరుతున్నారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com